కోటలాంటి యిల్లు-

కోటగుమ్మంలాంటి గేటు-

ఆ గేటుముందు రహదారి పడవలాంటి పాల పిట్ట రంగు కారొకటి ఆగి, సన్నగా, గంభీరంగా కేకేసేక, ద్వారపాలకళ్లాంటి గూర్ఖా హడావుడిగా పరుగెత్తుకొచ్చి గేటు తీసేడు. వీటన్నిటికీ అధిపతి-(గూర్ఖాతో సహా) సభాపతి వెనక సీట్లో వెల్లింగ్టన్ ప్రభువులా కూర్చొని వుండగా-ఆలస్యంకాని ఆమాత్రం ఆలస్యానికే "మన్నించ"మన్నట్టు ఒంగి ఒంగి సలాం చేసేడు గూర్ఖా. "అలాగే" అన్నట్టు అద్దాల్లోంచి అవతలివాడికి అవుపించని సభాపతిగారు తల పంకించేరు.

కారు ముందుకు సాగిపోయింది.

"అల వైకుంఠపురమ్ములో" అన్నట్టు-ఆ సుందర సౌధంలో అమూల సమశీతల శయనాగారంలో-ఛేజ్ నవల్లో దాక్కున్న జేమ్స్ బాండ్‌లాంటి ఓ అందాల యువకుడి ఫోటోని తాదాత్మ్యంతో తిలకిస్తో-"హౌ సిల్లీ యు ఆర్" అనుకుంటోన్న గాయత్రి కొత్తకారు పిలుపు విని, పులిక్కిపడి లేచి, లేడిలా గెంతి కిందికి జారింది. జారి, కారుముందుకు చేరి

"హౌ నైసిటీజ్, డాడీ!" అంది.

డాడీగారు అప్పటికే కిందికి దిగి ఆమె కాంప్లిమెంటుకు 'కారు' నవ్వు నవ్వి, ఆంగ్ల వాత్సల్యంతో ఏకైక పుత్రిక బుగ్గలు ముద్దులాడి-ముందుకు నడిచేరు.

సభాపతి ఏ సభకీ అధిపతి కాడు-కానీ, అన్ని సభల్లోనూ అతని మన్నిస్తుంటారు.

సభాపతి ఒక్క పారిశ్రామిక ప్రముఖుడు మాత్రమే

"ఏదేశానికో మహారాజు కావల్సినవాడు. ఈ దేశంలో భాగ్యవంతుడై పుట్టేడు" అని ఆశ్రిత జనం పొగిడినప్పుడు-

-ఏదేశానికో ప్రభువుగా పుట్టేకంటే, యీ దేశంలో భాగ్యవంతుడై పుట్టడం శతకోటిరెట్ల అదృష్టం, అని విశ్వసించిన సభాపతి-

"నాకంతటి అదృష్టమా?" అని సవినయంగా నవ్వేసోవుంటాడు.

రాజులున్న దేశాల్లో రాచరికాలు కూలిపోయి, ప్రజాప్రభుత్వాలు అవతరిస్తోన్న తరుణంలో, నిరపాయకరమైన యీదేశపు రాచరికం ఎంతటి సుఖదాయకమో ఆయన ఒక్కడికే తెల్సు.

కాని-

ఇటీవల ఓ పెద్ద రాజకీయ భూకంపం పుట్టి పాత ప్రభుత్వం పతనమై, కొత్త ప్రభుత్వం అధికారాన్ని హస్తగతం చేసుకుంది. స్వాతంత్ర్యం వచ్చేక ప్రప్రథమంగా జరిగిన యీ దురాగతానికి ఆయన అంతగా దురపిల్లేవాడు కానేకాదు. కాని, వాళ్ల ఎన్నికల ప్రణాళికల్లో పరిశ్రమల్ని జాతీయం చేస్తామనీ, గుత్తవ్యాపా

# వైరుధ్యాలు

కె. కె. మీనన్






రాన్ని గట్టిగా చేజిక్కించుకుంటామనీ ఏవేవో పరమ ప్రజా వ్యతిరేక ప్రమాణాలు చేసేరు. ఎన్నికల ప్రమాణాలు తాగినవాడి ఒట్టులాంటి వని ఆయనకు ఎంత నమ్మకం వున్నా, కొత్త

బిచ్చగాడు పొద్దెరగడని భయపడి తన దేవేంద్ర పదవికి పతనం తప్పదనుకుని-

-ఛీ, ఎందుకొచ్చిన ప్రయాస! ఉన్నది ఒక్క కూతురు. ఉన్నదంతా ఖర్చుపెట్టేద్దాం, అనుకున్నాడు.

అందుకు నాందిగా, నాలుగు లక్షలు పెట్టి 'కేడిల్లాక్' కారు కొన్నాడు.

o o o

అసలే అందమైన ఆ యింట్లో మరింత అందంగా వుంది ఆ హాలు.

అసలే అందమైన పిల్ల గాయత్రి. అధునాతనంగా అలంకరించుకుని, మెరుపుతీగలా మరింత అందంగా వెలిగిపోతో, ఆ హాలు మధ్య ఖరీదైన టేబిలు మీద వెలుగుతోన్న పద్దెనిమిది కొవ్వొత్తుల్నీ అనాయాసంగా వూదేసింది.

చప్పట్లతో హాలంతా మార్మోగిపోయింది.

డాడీగారో మినీ వుపన్యాసాన్ని న్యసించి, కూతుర్ని ముద్దుచేసి, తాళం చెవి చేతికిచ్చేడు.

"ఏమిటి డాడీ..." అనడిగింది అందమైన అమాయకతతో.

"హా నైసిటీజ్" అన్నాడు డాడీనవ్వుతో.

"ఓహ్హో! వాటే కాన్ట్లీ గిఫ్టీజ్ డాడీ!!" అని డాడీని మెచ్చుకుంది గాయత్రి.

సంబరం, సందడి తగ్గేక చేతిలోని తాళాలు చూసుకుంటు, కార్లో తన పక్కన కూర్చోబోయే వ్యక్తి గురించి ఆలోచిస్తూ—అలవోకగా నవ్వుకుంది.

నోటీసీయక ముందే సమ్మెను పని గట్టేయగల సభాపతి—

"అం... నాకు తెల్సులే!!" అన్నాడు.

"ఏంటి డాడీ...."

"కొత్త కార్లో పక్కన బావని వూహించుకుంటున్నావు కదూ"

నాన్నగారి నిర్ణయాలన్నీ అలాంటి మాటల్లోనే మనసుకు వేసుకొచ్చుంటాయని ఎరిగిన గాయత్రి చేతిలోని తాళాలు, తెలుగు సినిమాలోలా అప్రయత్నంగా జారి కింద పడ్డాయి. తన జేమ్స్ బాండ్, క్రికెట్ హీరో కమలాకరం కళ్ళల్లో మెదలి, కన్నీళ్ళొచ్చాయి గాయత్రికి.

o o o

సందడంతా సద్దుమణిగిపోయింది.

సడెన్‌గా కరెంటు పోయి, మైకుసెట్టు మూగపోయినట్టు ఇల్లంతా నిశ్శబ్దం.

పని పని....పని, ఉదయం నించీ ఒక్కటే పని. ఒళ్ళు హూనమైపోయింది మంగికి. అదేదో అయిపోయిందనుకుని తోటలో ఓ మూలగా వున్న సర్వెంట్ క్వార్టర్ వైపు నడుస్తున్న మంగి చెయ్యిని, మరో చెయ్యి లాగింది. అదెవరిదో మంగికి తెల్సు. అది లాగుతోన్న వైపే నడిచిపోయింది.

అంతా అయిపోయేక—

"ఇలాగ ఎంత కాలం సినబాబో" అనడిగింది మంగి.

"ఏదీ-ఆ డబ్బుకాస్తా చేతికి రానీ, పుడాయించేద్దాం" అన్నాడు లక్ష్మీపతి.

ఆ తర్వాత అతను చెప్పే మాటలన్నీ గుర్తొచ్చి.

—తన జీవితం ఎంత హాయిగా వుంటుందో! తనూ కార్లో తిరగొచ్చు, బంగ్లాల్లో బతకొచ్చు, తన పిల్లలు— ..

అలా మధురంగా ఆలోచించుకుంటూ కొంపకి చేరి, మరింత మధురమైన కలలు కంటో నిద్దరోయింది మంగి.


o o o

నూతన ప్రభుత్వం పదవీ స్వీకారం చేసేక కార్మికులంతా పండుగ చేసుకున్నారు. ఇంత వరకూ తమకు ప్రతినిధులుగా వ్యవహరించిన నాయకులే యిప్పుడు ప్రభుత్వాన్ని చేపట్టేరు.





# ప్రేమకి నిర్వచనం అడిగావ్! మరి పారిపోతావేం??



ప్రేమ ప్రేమను ప్రేమించడాన్ని ప్రేమిస్తుంది.
ప్రేమ ప్రేమను ప్రేమగా ప్రేమిస్తుంది
ప్రేమను ప్రేమించిన ప్రేమ ప్రేమచే ప్రేమించబడిన
ప్రేమను ప్రేమిస్తుంది!!

— శ్రీశ్రీ

ఎన్నాళ్ళుగానో ఎదురు చూసిన కార్మిక రాజ్యం యిప్పుడు సంక్రమించింది.

"కామ్రేడ్స్...

ఎంతో కాలంగా ఎదురు చూస్తోన్న ఈ శుభసమయం నేడు మనముందుకు వచ్చింది. కార్మికులంతా కలలుగన్న బోనసు....యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం, పని గంటలలో తరుగుదల, జీవన పరిస్థితుల్లో మెరుగుదల-ఇవన్నీ మనకిప్పుడు అందుబాటులోకి రానున్నాయి. కార్మికలోకానికి అనుకూలమైన విధానాల్ని చేపట్టి అమలుపరిచే ప్రభుత్వాన్ని ప్రసాదించిన భారత ప్రజలకి మనం ఎంతగానో ఋణపడివున్నాం."

ఇట్లా కార్మికనాయకులు వుపన్యసించేరు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర వేడుకలూ జరిగేయి. పాడిన ప్రతి పాట

లోనూ, ఆడిన ప్రతి నాటకంలోనూ తమకు కలిగిన విజయాన్నే సూచించటం జరిగింది.

ఈ విజయోత్సాహానికి మరింత క్రుంగిపోయేడు సభాపతి.

"లాభం లేదురా లక్ష్మీపతీ! ఇహ వీళ్ళని అదుపులో వుంచలేం. ఎనకు మనంగా యీ పరిశ్రమల్ని, వ్యాపారాన్ని ప్రభుత్వానికి అప్పగించేసి ఉన్నది భద్రపర్చుకోవటం మంచిది" అని వాపోయేడు.


"అంత దిగాలు పడిపోతావేం మామయ్యా! చేప నీటిలోనే యీదుతుందిగాని నేలమీద నడవలేదు. వ్యాపారంలో రెండు చేతులా ఆర్జించగలిగే నీవు తీరుబాటుగా కాలయాపన చేయలేవు" అని వోదార్చేడు లక్ష్మీపతి.

అది ఓదార్పు కాదు. కర్తవ్య బోధలా తోచింది సభాపతికి. అయినా-

"ఈ ప్రభుత్వంతో, వీళ్లతో వేగలేంరా..." అన్నాడు మళ్లీ.

---

కవితకి కార్టూన్ :



ఆశలకేం అనంతం !
ఆకాశం నా గుడారం ! !

— శ్రీశ్రీ

"వీళ్ళు స్వర్గాన్నుంచి వూడిపడ్డారనుకుంటున్నావా మామయ్యా....ఇవన్నీ ఒక గూటిలోని పిట్టలే, కాకపోతే గొంతు మార్చాయి. పోనీ అదికూడా చూద్దాం... పెట్టుబడిని అటు మళ్లిస్తే పోలా..."

మేనల్లుడి సలహా సంజీవినిలా పన్జేసింది.

అవును. తీరుబాటుగా తగలేసేకంటే, వ్యాపారంలోనే పోగొట్టుకుందాం, అనుకున్నాడు.

అసలు పోగొట్టుకున్నది ఏమీ లేదు. రాబట్టుకున్నదంతా ప్రభుత్వ సబ్సిడీలతోనే.

ఒక గ్రామంలో పీచు పరిశ్రమ... మరో పల్లెలో గడ్డితో కాగితం తయారుచేసే ఫాక్టరీ... నెలకొల్పేడు. కిట్టుబాటుకాని వ్యవసాయ కూలీలు కారు చవగ్గా ఇంధనం అయ్యేరు సభాపతి పరిశ్రమకి. ఆటంకాలులేవు. అంతి అంతకంటే లేవు. అయిదేళ్ళలో అక్కడ సంపాయించలేని లాభాల్ని రెండేళ్లలో ఇక్కడ గుంజుకున్నాడు.

"ఎంత హాయిగా వుందిరా లక్ష్మీపతీ! కార్మిక సమస్య లేదు. సమ్మెలూ గిమ్మెలూ లేవు ...నీ బుర్ర బాగానే పన్జేసిందిరా..."

మేనల్లుడి తెలివిని నిర్ద్వంద్వంగా అంగీకరించేడు. అప్పట్నుంచే లక్ష్మీపతి సభాపతికి పెద్ద అండయి తన నూతన వ్యాపారసంస్థకి "పతి అండ్ పతి" అని నామకరణం చేసేడు.

ం ం ం

"లాభ లేదు లలీ! డాడీ వరస! చూస్తోవుంటే ఇదేం జరిగేటట్టు లేదు."

తన నేస్తానికి పరిస్థితి చెప్పుకుని వాపోయింది గాయత్రి.


"ఏం....ఎందుకని?" అని బ్రోకింగ్ మొదలెట్టింది లలిత.

"ఆయనకు దరిద్రం అంటే పరమ అసహ్యం"

"మరి మీబావ...."








---

"డబ్బు లేకపోయినా బాంధవ్య బంధనం వుందిగా... పైగా ఈ మధ్య పార్ట్నరు కూడా అయ్యేడు"

"అసలు నాకు తెలీక అడుగుతాను... కమలాకరం అంటే ఎందుకంత మోజు? అందగాడనా?"

"కాదు...."

"క్రికెట్ ఆటగాడనా?"

"అవును..."

"అయితే ఏం వొరిగిందట?"

"అతనితో దేశాలన్నీ తిరిగి రావచ్చు"

పగలబడి నవ్వింది లలిత.

"ఏం గొప్ప జోకు జోకావే! విదేశాలు తిరగటానికి నీకు క్రికెట్ ఆటగాడు కావాలా? మీనాన్న తల్చుకుంటే హనీమూన్‌కు ప్రపంచమంతా తిప్పేయలేడూ!"

ఇంత కారు చవక సత్యం తనకెందుకు తెలియకపోయిందా అని కాస్సేపు విచారించి,

—అల్రైట్ అతన్ని వదిలేస్తాను.. మరి తనలో ఘనీభవిస్తోన్న అతని రక్తం...

'చూడు కమలాకరం....నిన్ను ఒక్క రోజులో కోటీశ్వరుణ్ని చేసేయగలను' అని అతన్ని నమ్మించిన గాయత్రికి యిప్పుడు గొంతుకో పచ్చి వెలక్కాయగా వుంది.

అతను దరిద్రుడన్న మాట గుర్తుకరాగానే మరింక ఆలోచించలేకపోయింది గాయత్రి. పరిష్కారాన్ని కాలానికే వదలేసి హాయిగా వుండిపోయింది.

ం ం ం

ఉన్నట్టుండి ఉప ఎన్నిక రూపంలో అదృష్టం తన్ను కొచ్చింది సభాపతికి. అధికార అభ్యర్థి ఎన్నికల ఖర్చంతా తనే భరించి ఒక మెంబర్ని గెల్చుకున్నాడు. అతని సాయంతో మరింత మంది ప్రజాప్రతినిధుల్ని కొనుక్కొని ప్రభుత్వంలో ముసలం పుట్టించేడు.

అయిదేళ్ళు నిండకముందే ప్రభుత్వానికి ఆయువు మూడింది.

○ ○ ○

ఇటీవల లక్ష్మీపతి దర్శనం అరుదైపోయింది మంగికి. చాలా కాలం తర్వాత ఒంటరిగా డైనింగ్ హాల్లో చిక్కేడు. అతను లేచి వెళ్ళబోతుంటే, టేబిలు తుడుస్తో—

"చిన్నమాట సినబాబో..." అన్నది మెల్లిగా.

చేయి తుడుచుకుని ఒచ్చి నిలబడ్డాడు లక్ష్మీపతి.

"నేను అమ్మను కాబోతున్నాను" అన్నది.

షాక్ తిన్నట్టయింది లక్ష్మీపతికి. నిలదొక్కుకుని ఆలోచించేడు.

తర్వాత—

"ఎవరికి?" అనడిగేడు నిబ్బరంగా.

"నీ బిడ్డకి...."

చెంప చెళ్ళుమంది కళ్ళు తిరిగి కింద పడబోయి టేబిలు పట్టుకు నిలదొక్కింది మంగి.

"ఎంత ధైర్యమే నీకా మాటనటానికి? ఉన్నవాళ్ళ దగ్గర డబ్బు గుంజటానికి మీకు ఉగ్గుపాలతో అబ్బిన విద్య యిది" అని మళ్ళీ కొట్టాడు.

"శభాష్... నాకు నచ్చేవురా లక్ష్మీపతీ...." అంటూ లోపలికొచ్చేడు సభాపతి.

ఆకస్మికమైన అతని ఆగమనానికి ఇద్దరూ నిశ్చేష్టులయేరు.

"నా వ్యాపారానికి సరైన వారసుడివి నువ్వేనని నా కెప్పుడో తెల్సుకా....కాని, ఇంతవరకూ నీ ప్రతిభకి సరైన రుజువు దొరకలా.. తప్పు చెయ్యటం తప్పు కాదు. దాన్ని గప్‌చుప్ చేయకపోవటం పెద్ద తప్పు. ఊ...దాని మొగాన ఎంతో కొంత తగలేసి వెంటనే తరిమెయ్"

ఈ మాట విన్నాక మంగి తలొంచుకు బైటికెళ్ళిపోయింది.

"ఎందుకు దాని మొగాన డబ్బు తగలెయ్యట? వెళ్ళకిది అలవాటే"

"లక్ష్మీపతీ, బొంకుడు మంచి లక్షణమే.కాదనను కాని నిజం తెల్సిన చోట అది మంచిది కాదు. తెల్లవారగానే వ్యవహారం చక్కబెట్టు" అని వెళ్ళిపోయేడు సభాపతి.

○ ○ ○

లక్ష్మీపతిని కాదు, గాయత్రిని....కాదు, కాదు, ఇద్దర్నీ అలా ఒదిలేయటం యిహ మంచిది కాదనుకున్నాడు సభాపతి.

గాయత్రి అవునన లేదు.

లక్ష్మీపతి కాదనలేదు.

అయినా ఆ యిద్దరికీ పెళ్ళయిపోయింది.

మంగి వ్యవహారం గాయత్రికి తెలీదు.


వెలువడినది

అగ్రశ్రేణి రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి రచన

అందాలు - ఆడవాళ్లు వెల రు. 6.00

* ఆడవాళ్లకు మీసాలు వస్తే? * నుదుటిమీద ముడతలు వస్తే? * ముఖ సౌందర్యానికి మెళకువలు * నడుం సన్నగా వుండాలంటే! * నేత్ర సౌందర్యానికి తీసుకోవలసిన జాగ్రత్తలు * గోళ్లు అందంగా తీర్చడం ఎలా? * కేశ సౌందర్యం * మీ భర్త మీ నుంచి దూరం అవుతున్నాడా? - ఇలా అనేక స్త్రీల సమస్యలకు సమాధానం

అందాలు.ఆడవాళ్లు చదవండి

డీలక్సు పబ్లికేషన్స్
ఏలూరురోడ్. • విజయవాడ - 520 002






కమలాకరాన్ని లక్ష్మీపతి అసలు ఎరగనే ఎరగరు.

అందుకే వాళ్ళది ఆదర్శ దాంపత్యం

ం ం ం

అదే కోట లాంటి యిల్లు.

అదే కోటగుమ్మంలాంటి గేటులోంచి మహా దారి పడవలాంటి కారు సన్నగా జారి, పోర్టికోలో ఆగి, లలితంగా పిల్చింది. పిలవడమే తడవుగా "డాడీ" అంటూ అమెరికా ఐశ్వర్యంలాంటి ఓ అబ్బాయి పరుగెత్తుకొచ్చేడు. అక్కడే అందుకే నిరీక్షిస్తోన్న నౌకరు కారు డోరు తీయగా, దాని అధిపతి లక్ష్మీపతి గారు ధీ గారి కలలంత నిరాడంబరంగా నిర్మలంగా కారు దిగి, ఎదురొస్తోన్న కొడుకుని ప్రజాస్వామ్య సోషలిజంలా పట్టుకుని రెండడుగలు వేయకముందే ఇరాన్లో విప్లవంలా ఎదురైంది గాయత్రి.

ం ం ం

అదే నగరం,-అంచులు చించేసి, ఎల్లలు తుడిచేసి విశృంఖలంగా విస్తరించుకుంది నలువైపులకీ, ఆ నగరానికి ఓ చివర పెద్ద ఫేక్టరీ ముందు అడుక్కుంటోంది వయస్సుమళ్ళని ఓ ముసిల్ది. ఎర్రటి పొడవాటి కారు ఆ ఫేక్టరీ గేటుముందు ఆగగా అందులోని వ్యక్తిని ఆసక్తిగా చూస్తోంది.

"అమ్మా ఆకలే..." అన్నది చెయిపట్టుకున్న బిడ్డ.

అందుకు సమాధానం దొరక్క, కార్చటానికి కన్నీళ్ళు లేక, ప్రజాస్వామ్యంలా పొడిగా ఏడ్చింది ఆ తల్లి. ❋

## శ్రీశ్రీ పదబంధ ప్రహేళిక

ఈ సంచికలో శ్రీశ్రీ గారి పదబంధ ప్రహేళిక ప్రచురించలేకపోతున్నందుకు చింతిస్తున్నాము. శ్రీశ్రీ గారు విదేశాలలో వున్నారు. జనవరి, ఫిబ్రవరి సంచికలలో ప్రచురించిన ప్రహేళికలు శ్రీశ్రీ గారు లండన్‌నుంచి పంపినవే!

ఫిబ్రవరి ప్రహేళిక సమాధానాలూ, విజేతల పేర్లూ యిక్కడ ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్

### ఫిబ్రవరి 1981 ప్రహేళిక సమాధానాలు

అడ్డం: 1. జిన, 3. ఓశి, 5. ఉన్నాడు, 6. పంకజం, 8. తిప్పు, 9. మగడు, 11. పస, 13. భారమా, 15. వినతి, 16. నల్లబజారు, 17. విరసం, 19 పునీతం. 22. నావ, 23 గిన్నెలు, 25. కాజా, 26. దేవుడు, 28. ఉలాయం, 30 లాగు, 31. లువి.

నిలువు: 1. జిన్నా, 2. నడుము, 3. ఓ పండు, 4. శిక, 5. ఉప్పెర, 7. జంపన 8. తిఖా, 10. గడల న్నె 12. సతి, 14. మానసం, 15. విరవు, 17. వినా, 18 రవడే 20. నికాయం. 21. తంజా, 23 గొడుగు, 24. లులులు, 27. వులా, 29 లాలి.

### ఫిబ్రవరి '81 విజేతలు

1. ఆర్. కమల, హసన్‌పర్తి. 2. ఎన్. రామశాస్త్రి, వరంగల్ 3 బి ఆర్. కృష్ణమూర్తి, టెక్కలి.

బహుమతి మొత్తం రు 100 విజేతలు ముగ్గురికీ సమానంగా పంచబడుతుంది.



[గత సంచిక తరువాయి]

శ్రీ రావుగారి ఇంట్లో మరో పెద్ద జీతగాడు వుండడంచేత, వాడి పేరూ సుబ్బాయే అవడంచేత చిన్న జీతగాడ్ని రావుగారు "చిన సుబ్బాయి" అనీ, "చిన్నోడా" అని పిలుస్తా వుంటారు.

చిన్న జీతగాణ్ణి ఇంటికి తరిమి, శ్రీ రావుగారు భూషయ్యను వెంటపెట్టుకుని తమ ఇటుక ఆము దగ్గరకు వెళ్లారు. ఇటిక ఆమూ, గుడిశలు కలయతిరిగి పరీక్షిస్తుండగా, ఆము దగ్గర కాపలావాడు చేతులు నలుపుకుంటూ వచ్చి రావుగారిముందు నిలబడ్డాడు.

"ఏంరా? అప్పుడే కూలీలంతా వెళ్ళిపోయారా?" అన్నాడు యజమాని.

ఇటిక ఆమునుంచి కాలిబాటన కొంతదూరం నడచి రోడ్డు ఎక్కి ఊరువైపుకు రావుగారు నడుస్తున్నారు. వెనక భూషయ్య మౌనంగా నడుస్తున్నాడు.

రావుగారికి వళ్ళంతా చిరాగ్గా వుంది. మట్టి, చెమటతో తడిసి చొక్కా మురికిగా వుంది. చల్లటి గాలి ముఖానికి తగలగా రావుగారికి ఆనాటి శ్రమదాన మహోత్సవ సంఘటనలన్నీ ఒక్కొక్కటే కళ్ళముందు తిరగసాగాయి. శ్రమించి పనిచేయడంలో వున్న గౌరవం, ఆత్మతృప్తి రావుగారికి నరనరాన ఎక్కుతోంది.

"భూషయ్యా!" అన్నారు రావుగారు.

"అయ్యా!" అన్నాడు అణకువతో భూషయ్య.

# శ్రీవారి శ్రమదానం

'వసత్రి'

"ఆc! ఇప్పుడే దొరగారు! వెళ్ళిపోయారు?"

"పోతారు! పోతారు! ఒక్కొక్కళ్ళకూ వళ్లు బలిసిపోతూందిరా. ఎవర్ని చూసినా పనికి వళ్లు దాచుకునేవాడే కనబడుతున్నాడేంరా? ఊర పొద్దు కూకలేదు! అప్పుడే వెళ్లిపోయారు!"

"ఇవ్వాళ కొత్తేముందిలే బాబుగారూ! మామూలు వేళకే వెళ్ళారు కూలీలంతా!" అన్నాడు భయం భయంగా.

"మామూలు వేళట! ఒళ్లు కొవ్వెక్కి చస్తున్నారు. రేపట్నుంచి కూలీలంతా తెల్లవారి ఏడుగంటలకు రావాలి! మళ్ళీ రాత్రి ఏడుగంటలదాకా పోవడానికి వీల్లేదని చెప్పు!" అని రావుగారు గిర్రున వెనక్కి తిరిగారు.

"దేశంలో సోమరిపోతులు ఎక్కువయిపోతున్నారు భూషయ్యా!"

"అవునవును!" అని తల ఊగించాడు భూషయ్య. రావుగారి మాటలు అర్థంకానపుడు అవునని తలకాయ ఆడించడం భూషయ్యకు అలవాటు.

"పనంటే ఎవడికి గౌరవం వుంది చెప్పు!"

"అవునండీ! ఎవడికి గౌరవముంది?" ప్రశ్నార్థకం గుర్తులా ముఖం పెట్టాడు భూషయ్య.

"ఆ కూలీలు వున్నారే చూడూ! అంతా వళ్లు దాచుకునే రకమే! పనిలోకి వచ్చిందగ్గర్నుంచీ పొద్దెప్పుడు వాలుతుందా, కూలీ డబ్బులు ఎప్పుడు గుంజుకుపోదామా అన్న